ఛత్రపతి చూపిన మార్గంలో యువత నడవాలి

మణికొండ / మైలార్‌దేవ్‌పల్లి/ అత్తాపూర్, ఫిబ్రవరి 19 : ఛత్రపతి శివాజీ నాయకత్వ లక్షణాలు, ధైర్యసాహసాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్ అన్నారు. శివాజీ జయంతిని పురస్కరించుకొని సోమవారం మైలార్‌దేవ్‌పల్లి చౌరస్తాలోని ఛత్రపతి శివాజీ విగ్రహం వద్ద జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై శివాజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ప్రేమ్‌గౌడ్, నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

అత్తాపూర్‌లో.. అత్తాపూర్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. అత్తాపూర్, హైదర్‌గూడ, పాండురంగానగర్, శివాజీనగర్ ప్రాంతాల్లో ఛత్రపతి శివాజీ చిత్రపటాలను ఏర్పాటు చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఛత్రపతి శివాజీ సేవలను కొనియాడారు. నందిముస్లాయిగూడలో యువకులు భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో అన్ని రాజకీయ పార్టీల నాయకులు, యువజన సంఘాల సభ్యులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మైలార్‌దేవ్‌పల్లిలోని ఛత్రపతి శివాజీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే టి. ప్రకాశ్‌గౌడ్.

■ ఎమ్మెల్యే టి. ప్రకాశ్‌గౌడ్

శివాజీ చిత్రపటానికి నివాళులర్పించి, అక్కడ నుంచి శ్రీసంకట హనుమాన్ దేవాలయం వద్దకు ర్యాలీగా చేరుకొని పూజలను నిర్వహించి ఛత్రపతి శివాజీకాలనీలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ ప్రతినిధులు టి. రాములు, సురేశ్, నరేశ్, మాజీ ఎంపీపీ మల్లేశ్, కౌన్సిలర్ అమరేందర్‌రెడ్డి, మాజీ బీజేపీ నేతలు లక్ష్మీనారాయణ, ఆలయ కమిటీ అధ్యక్షుడు వెంకటేశ్‌యాదవ్, యువజన సంఘం ప్రతినిధులు రవి, నరేశ్, రాము, వివిధ పార్టీల నాయకులు, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

జయంతి కార్యక్రమంలో పాల్గొన్న ఆర్ఎస్ఎస్ గోల్కొండబాగ్ గేటెడ్ కమ్యూనిటీ ప్రముఖ్ శంకర్‌జీ

శివాజీ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి

కోట్లాది మంది భారతీయులకు స్ఫూర్తి శివాజీ..

కోట్లాది మంది భారతీయులకు స్ఫూర్తి ప్రదాత ఛత్రపతి శివాజీ అని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బృందావన్ కాలనీలో ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దయానంద్, సతీశ్, దుర్గాప్రసాద్, రావుల భాస్కర్, జైరాం, శంకర్‌రెడ్డి, సునీల్, యాదగిరి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

హైందవ సమాజం ఏకతాటిపై నిలవాలి..

హైందవ సమాజం ఏకతాటిపైకి వచ్చి సమైఖ్యతను చాటేందుకోసం ఛత్రపతి శివాజీ తన ప్రాణాలనే త్యాగం చేసిన మహనీయుడని ఆర్ఎస్ఎస్ గోల్కొండ భాగ్‌శివాజీ గేటెడ్ కమ్యూనిటీ ప్రముఖ్ మలిపెద్ది శంకర్‌జీ అన్నారు. హిందూసామ్రాజ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం నార్సింగి మున్సిపాలిటీ ఖానాపూర్ గ్రామంలో శివాజీ మహరాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఖానాపూర్ నుంచి వట్టినాగులపల్లి వరకు సుమారు వంద మంది యువకులు బైక్‌లతో వీర శివాజీ మహరాజ్‌కి జై అంటూ పురవీధులలో కాషాయజెండాలతో ర్యాలీ నిర్వహించారు. వట్టినాగులపల్లిలో

బైక్‌ర్యాలీలో పాల్గొన్న యువత

శివాజీ యూత్ క్లబ్ ఖైరతాబాద్ ఆధ్వర్యంలో స్థానిక మార్కెట్ వద్ద ఛత్రపతి శివాజీ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ ప్రతినిధులు మహేందర్ బాబు, మహేశ్ యాదవ్ నేతృత్వంలో పేదలకు అన్నదానం చేశారు. – ఖైరతాబాద్, ఫిబ్రవరి 19

ఎస్సార్టీనగర్ బస్తీలోని శివాజీ విగ్రహానికి బీఆర్ఎస్ నేత బొట్టుశివ, శ్రీధర్‌రెడ్డితో పాటు పలువురు శివాజీ విగ్రహానికి నివాళులర్పించారు. శ్రీధర్ ముదిరాజ్, వీరేశ్, జైభీమ్ యాదగిరి, శివశాకూర్, నరేశ్, కృష్ణ, కె.రాము, అశోక్, దయానంద్, దత్తు, కమల పాల్గొన్నారు. – ఎర్రగడ్డ, ఫిబ్రవరి 19

చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా ఏబీవీపీ నేత కొండసాయి ప్రసాద్ నేతృత్వంలో సోమవారం నారాయణగూడలోని కేశవమెమోరియల్ విద్యాసంస్థల నుంచి ర్యాలీ జరిగింది. బీఆర్ఎస్ నాయకులు జి.రామన్‌గౌడ్, మహేశ్, హితేశ్, అనీశ్ పాల్గొన్నారు. – హిమాయత్‌నగర్,ఫిబ్రవరి19

జయంతి కార్యక్రమానికి హాజరైన యువకులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు

సోమవారం ఛత్రపతి శివా జీ జయంతి సందర్భంగా మధురానగర్ జీ–బ్లాక్‌లో జరిగిన కార్యక్రమానికి కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం జాతీయ కార్యదర్శి పి.వి రవిశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ఛత్రపతికి నివాళులర్పించారు. ని ర్వాహకులు ఎ.వి. మల్లేశ్‌గౌడ్, ఎ. సన్నీ గౌడ్, సంతోషిగౌడ్, ఉదయ్ కుమార్ తదితరులు ఉపాల్గొన్నారు. – వెంగళరావునగర్, ఫిబ్రవరి 19

రాజేంద్రనగర్ సర్కిల్ అత్తాపూర్‌లో ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతిని పురస్కరించుకొని సోమవారం యువకులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ యువనాయకుడు కార్తీక్‌రెడ్డి పాల్గొని ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆయనను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు. – అత్తాపూర్, ఫిబ్రవరి 19

రంజాన్ మాసంలోగా పనులు పూర్తిచేయాలి

మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఖైరతాబాద్ కార్పొరేటర్ విజయారెడ్డి

బంజారాహిల్స్, ఫిబ్రవరి 19: త్వరలో ప్రారంభం కానున్న రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఖైరతాబాద్ నియోజకవర్గంలోని మసీదులతో పాటు స్థానిక సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఖైరతాబాద్ కార్పొరేటర్ పి.విజయారెడ్డి సోమవారం జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీకి వినతిపత్రం అందజేశారు. సీవరేజీ. మంచినీటి సమస్యలు, విద్యుత్‌దీపాలు తదితర సమస్యలను రంజాన్ మాసం ప్రారంభం అయ్యేలోగానే పూర్తిచేసేలా అధికారులను ఆదేశించాలని కోరారు. దీనికి మంత్రి పొన్నం ప్రభాకర్ సానుకూలంగా స్పందించారు

మంచినీటి సమస్యలు రాకుండా చర్యలు

● బండ్లగూడ మేయర్ మహేందర్‌గౌడ్

జలమండలి అధికారులతో సమావేశమైన మేయర్ మహేందర్‌గౌడ్

బండ్లగూడ, ఫిబ్రవరి 19 : రానున్న వేసవి కాలంలో బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నీటి కొరత లేకుండా చూడలని బండ్లగూడ మేయర్ మహేందర్ గౌడ్ జలమండలి అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన జలమండలి మేనేజర్ శ్రీనివాస్‌తో సమావేశమైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్పొరేషన్ పరిధిలోని కిస్మత్‌పూర్, దర్గాఖలీజ్ ఖాన్, బండ్లగూడ, పీరం చెరువు, హైదర్షా కోట్ హిమయాత్ సాగర్ గతదిత ప్రాంతాలలో నీటి ఎద్దడి రాకుండా తగిన చర్యలు చేపట్టాలని, ఇటీవల కాలంలో కార్పొరేషన్ పరిధిలో నిర్మించిన ట్యాంకుల నుంచి ఇంటింటికీ మంచినీళ్లు అందించాలని అన్నారు. క్యాన్ నంబర్ లేని ప్రజలు అఫిడవిట్ తీసుకుని జలమండలి మేనేజర్ శ్రీనివాస్‌ను కలిసి క్యాన్ నంబర్‌ను తీసుకోవాలని తెలిపారు.

విద్యార్థులు పరీక్షలకు భయపడొద్దు

ఉస్మానియా యూనివర్సిటీ, ఫిబ్రవరి 19: పరీక్షల ముందు విద్యార్థులు భయాందోళన చెందవద్దని సంగాల పురుషోత్తం మెమోరియల్ ఫౌండేషన్ అధ్యక్షురాలు సంగాల ఫ్లోరీ సూచించారు. ఆరోగ్యకరమైన ఆహారం, మంచి నిద్ర విద్యార్థులకు పరీక్ష ఒత్తిడిని అధిగమించేందుకు దోహదపడుతుందన్నారు. నవోదయ కాలనీలోని ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు నోట్ పుస్తకాలు, స్టేషనరీ, పరీక్షా ప్యాడ్‌లు, జామెట్రీ బాక్సులను ఆమె ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులు తెలివిగా వ్యవహరించి, స్థిరమైన స్టడీ అవర్స్‌ను నిర్వహించడం, మధ్యలో విరామం తీసుకోవడం వంటివి చేయాలని అన్నారు. వారు తాము ఎదుర్కొంటున్న సమస్యల గురించి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో మాట్లాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీలింగ్ భూమిని కబ్జా చేస్తే కఠిన చర్యలు

● శంషాబాద్ తహసీల్దార్ నాగమణి

చౌదర్‌గూడ గ్రామంలో సిలింగ్ భూమి కబ్జాను అడ్డుకున్న రెవెన్యూ అధికారులు

శంషాబాద్ రూరల్, ఫిబ్రవరి 19 : సీలింగ్ భూమిని కబ్జా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని శంషాబాద్ తహసీల్దార్ నాగమణి హెచ్చరించారు. శంషాబాద్ మండలంలోని చౌదర్‌గూడ గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 14, 15, 16, 17లోని సీలింగ్ భూమిని కబ్జా చేస్తున్నట్లు సోమవారం నమస్తే తెలంగాణ దినపత్రికలో వచ్చిన వార్తకు స్పందన లభించింది. శంషాబాద్ తహసీల్దార్ ఆదేశాలతో రెవెన్యూ అధికారులు చౌదర్‌గూడ గ్రామానికి చేరుకొని సిలింగ్ భూమి కబ్జాను అడ్డుకున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ నాగమణి మాట్లాడుతూ.. సీలింగ్ భూమిని కబ్జా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. దీంతో పాటు మండలంలో ఎక్కడ ప్రభుత్వ భూములు కబ్జా చేసిన ఊరుకునేది లేదని హెచ్చరించారు. ప్రభుత్వ భూములను కబ్జాకు యత్నిస్తే పీడియాక్టును నమోదు చేస్తామని వివరించారు.

మల్లన్న దేవాలయంలో విగ్రహాలు చోరీ

విగ్రహాలు చోరీ జరిగిన మల్లన్న దేవాలయం ఇదే

బండ్లగూడ, ఫిబ్రవరి 19: దేవాలయంలో దొంగలు పడి.. దేవతామూర్తులను ఎత్తుకెళ్లారు. ఈ ఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. దేవాలయం అధ్యక్షుడు రాజు యాదవ్ కథనం ప్రకారం.. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మల్లన్న దేవాలయంలో దొంగతనం జరిగిందని రాజేంద్రనగర్ పోలీసులకు సమాచారమిచ్చారు. దేవాలయాన్ని పోలీసులు సందర్శించి, పరిశీలించారు. ఆలయం లోనుంచి విగ్రహాలు పోయినట్లు రాజు యాదవ్ ఫిర్యాదు చేశారు. దేవతామూర్తులను ఎత్తుకెళ్లిన దొంగలను వెంటనే అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించాలని కోరారు.

ట్రాఫిక్ ఎస్ఐపై దుర్భాషలు.. కేసు నమోదు

బంజారాహిల్స్, ఫిబ్రవరి 19: హెల్మెట్ లేకుండా వెళ్తున్న ఓ యువకుడిపై జూబ్లీహిల్స్ పోలీసులు క్రిమినల్ కేసు నమోదు చేశారు. ఎస్ఆర్ నగర్ ట్రాఫిక్ ఎస్ఐ నరేశ్ ఆధ్వర్యంలో యూసుఫ్‌గూడ సమీపంలో వాహనాల చెకింగ్ చేస్తున్నారు. ఇందిరానగర్‌కు చెందిన రమావత్ ఆంజనేయులు (30) యాక్టివా మీద హెల్మెట్ లేకుండా వెళ్తుండడంతో ట్రాఫిక్ పోలీసులు ఆపారు. హెల్మెట్ లేకపోవడంతో చలానా వేయడంతో పాటు నాలుగు పెండింగ్ చలానాలు ఉన్నాయని, వాటిని చెల్లించాలని ఎస్ఐ నరేశ్ అడిగారు. దీంతో ఆంజనేయులు వాగ్వాదానికి దిగాడు. దీంతో ఎస్ఐ నరేశ్ జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

బేగంపేట్ ఫ్లైఓవర్‌పై డివైడర్‌ను ఢీ కొట్టిన కారు

ఒకరికి స్వల్ప గాయాలు

బేగంపేట్, ఫిబ్రవరి 19: అత్యంత వేగంతో వచ్చిన ఓ కారు డివైడర్‌ను ఢీ కొట్టింది. ఈ ఘటన సోమవారం బేగంపేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. బేగంపేట్ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. టీఎస్07 యూఎం 1920 నంబర్ గల ఎలక్ట్రిక్ కారు ఉదయం 5:30 గంటలకు సికింద్రాబాద్ నుంచి గచ్చిబౌలి వైపు వెళ్తున్నది. ఈ క్రమంలో బేగంపేట్ కట్టమైసమ్మ ఫ్లై ఓవర్ సమీపంలోకి రాగానే కారు డ్రైవర్ నాగప్రసన్న నిర్లక్ష్యంగా నడపడంతో కారు డివైడర్‌ను ఢీ కొట్టింది. కారులో ఉన్న హకింపేట్‌కు చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి గౌతమ్‌కు స్వల్ప గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న బేగంపేట్ పోలీసులు గాయపడిన గౌతమ్‌ను చికిత్స నిమిత్తం స్థానికంగా ఉన్న ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. డ్రైవర్ పరారీలో ఉన్నాడని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

● కార్పొరేటర్ మాలతీ నాగరాజ్

బండ్లగూడ, ఫిబ్రవరి 19 : ప్రజా సమస్యల పరిష్కారమే తమ లక్ష్యమని పీరం చెరువు కార్పొరేటర్ మాలతీ నాగరాజ్ అన్నారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వెస్టన్ కాలనీలో రూ.15లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న పార్కు పనులకు అమె స్థానిక కాలనీ వాసులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ.. వెస్టన్ కాలనీలో పార్కు నిర్మించాలని స్థానికుల విజ్ఞప్తి మేరకు అధికారులతో చర్చించి పార్కు నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయించడంతో పాటు పార్కు పనులను ప్రారంభించినట్లు తెలిపారు. గతంలో బస్తీలలో రోడ్లు డ్రైనేజీ, విద్యుత్ దీపాల వంటి సమస్యలను పరిష్కరించామని అన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కరానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు శాంతయ్య, కాలనీ వాసులు పాల్గొన్నారు.

వెస్టన్ కాలనీలో నూతనంగా నిర్మించనున్న పార్కు పనులకు శంకుస్థాపన చేసిన పీరం చేరువు కార్పొరేటర్ మాలతీ నాగరాజ్ తదితరులు

అన్ని వ్యాపారసంస్థలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

● ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర

బంజారాహిల్స్, ఫిబ్రవరి 19 : వ్యాపార సంస్థలు, పెట్రోల్ బంకులు, ప్రైవేటు స్కూళ్లతో సహా అన్ని ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని బంజారాహిల్స్ ఇన్స్పెక్టర్ కేఎం రాఘవేంద్ర అన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుపై అవగాహన కల్పించడంతో పాటు కెమెరాల ప్రాధాన్యతను వివరించేందుకు సోమవారం బంజారాహిల్స్ పీఎస్ పరిధిలోని పెట్రోల్ బంకులు, వ్యాపార సంస్థలవద్దకు ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర పర్యటించారు. బంజారాహిల్స్ రోడ్ నం. 3లోని టీవీ 9 చౌరస్తా సమీపంలోని పెట్రోల్ బంక్, రోడ్ నం.10లోని పెట్రోల్‌బంక్, రోడ్ నం.12లోని పెట్రోల్ బంక్‌లలో పరిశీలించగా కొన్ని కెమెరాలు సరిగా పనిచేయకపోవడాన్ని గుర్తించిన ఇన్స్పెక్టర్ బంక్ నిర్వాహకులతో మాట్లాడుతూ.. వెంటనే పనిచేయని సీసీ కెమెరాల స్థానంలో హెచ్‌డీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. తమ వద్దకు వచ్చే కస్టమర్లతో పాటు రోడ్డుమీద నుంచి వచ్చే వారిని కవర్ చేసుకునేలా ప్రతి సంస్థ సీసీ కెమెరాలు పెట్టుకోవాలని ఆదేశించారు. నేరాలు జరిగినప్పుడు పోలీసుశాఖ సీసీ కెమెరాలతో పాటు వ్యాపార సంస్థల వద్ద ఏర్పాటు చేసుకునే కెమెరాలతో ఎంతో ఉపయోగం ఉంటుందని ఆయన అన్నారు.

బంజారాహిల్స్ రోడ్ నెం 3లో పెట్రోల్ బంక్‌లో సీసీ కెమెరాలపై అవగాహన కల్పిస్తున్న ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర

పాత నేరస్తుడి అరెస్టు

పోలీసులకు పట్టుబడ్డ పాత నేరస్తుడు ఫయాజుద్దీన్

ఎర్రగడ్డ, ఫిబ్రవరి 19: వరుస దొంగతనాలకు పాల్పడుతూ.. తప్పించుకు తిరుగుతున్న ఓ కరడుగట్టిన పాత నేరస్తుడిని బోరబండ పోలీసులు అరెస్టు చేశారు. బోరబండ డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ భూపాల్ గౌడ్ కథనం ప్రకారం.. ఎర్రగడ్డ ప్రేమ్‌నగర్‌కు చెందిన మహ్మద్ ఫయాజుద్దీన్ అలియాస్ ఫయాజ్ (24) హైదరాబాద్, సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ల పరిధిలోని పలు చోట్ల వరుస దొంగతనాలు, ఇతర నేరాలకు పాల్పడ్డాడు. ఈ క్రమంలో ఈ నెల 11న బోరబండ వినాయకరావునగర్ బస్తీలో తాళం వేసి ఉన్న ఓ ఇంట్లోకి మధ్యాహ్నం సమయంలో చొరబడి విలువైన వస్తువులు, బంగారు ఆభరణాలు, నగదుతో ఉడాయించాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. ఎట్టకేలకు నిందితుడు ఆదివారం పోలీసుల చేతికి చిక్కాడు. అతడి వద్దనుంచి వస్తువులు, నగదును స్వాధీనం చేసుకున్నారు. సోమవారం ఫయాజుద్దీన్‌ను రిమాండ్‌కు తరలించారు.

మణికొండ షిరిడీసాయినగర్ సుందర్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ ఎగ్జిబిషన్‌లో మహిళలు పాల్గొని సందడి చేశారు. మరో వారం రోజుల పాటు ఈ ఎగ్జిబిషన్ కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు. – మణికొండ, ఫిబ్రవరి, 19

గంజాయిని తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

వివరాలు వెల్లడిస్తున్న ఎక్సైజ్ శాఖ అధికారులు

బండ్లగూడ,ఫిబ్రవరి 19 : అక్రమంగా గంజాయిని తరలిస్తున్న వ్యక్తిని ఎక్సైజ్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఇన్స్పెక్టర్ దేవేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. దూల్‌పేటకు చెందిన విశాల్ సింగ్ గుర్తు తెలియని వ్యక్తి నుంచి గంజాయిని కొనుగోలు చేసి శివారు ప్రాంతంలో అమ్మి లబ్ధి పొందేందుకు యత్నించాడు. కాగా విశ్వనీయ సమాచారం మేరకు శంషాబాద్ జోన్ ఎక్సైజ్ పోలీసులు నార్సింగి నుంచి పుప్పాలగూడ వెళ్లే రహదారిపై వాహనాల తనిఖీ నిర్వహించారు. తనిఖీల్లో విశాల్ సింగ్ వాహనాన్ని తనిఖీ చేయగా గంజాయిని తరలిస్తున్నట్లు గుర్తించారు. వెంటనే అతను ప్రయాణిస్తున్న వాహనం సీజ్ చేసి, 520 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకుని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.